తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
27 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి

- రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుకుని రావాలి
- పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :
ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో వచ్చే పత్తి పంటను కనీసం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో పత్తి కొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్లో పెద్దపల్లి జిల్లాలో 48 వేల 215 ఎకరాలలో పత్తి పంట సాగు జరిగిందని, 5 లక్షల 78 వేల 580 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా ఉందని, అక్టోబర్ 15 తర్వాత పత్తి దిగుబడి ప్రారంభమవుతుందని, నవంబర్ డిసెంబర్ నెలలో అధికంగా పంట వస్తుందని అన్నారు.మార్కెట్ లో నాణ్యమైన పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువగా రేట్ పలికితే వెంటనే సిసిఐ కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసేందుకు 5 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.పత్తి 8 శాతం తేమ ఉన్నట్టయితే కనీస మద్దతు ధర రూ.8110/-ఉన్నదని. పత్తి రైతులు తమ పత్తిని తక్కువ ధరకు దళారులకు కానీ,మధ్యవర్తులకు కానీ, ఇతరులకు కానీ అమ్ముకోకుండా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు సీసీఐ వారిచే పెద్దపెల్లి మార్కెట్ యార్డ్ , రెండు జిన్నింగ్ మిల్లులు, సుల్తానాబాద్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు, కమాన్ పూర్ మార్కెట్ యార్డ్ పరిధిలో ఒక్క జిన్నింగ్ మిల్లు మొత్తం 5 పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.పత్తి రైతులు తమ పత్తిని తీసుకొని వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పరిగణలోకి తీసుకొావాలని, నాణ్యమైన పత్తి పంటను వెంటనే **మిగతా 8లో**

# సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

- ✧ రూ.1 కోటి 3 లక్షలతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం
- ✧ రూ.1కోటి 80 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**
తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని,సద్దుల బతుకమ్మ,దసరా పండగలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే విజయరమణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో, నిమజ్జనం చేసే ప్రాంతాల్లో స్థలాలు చదును చేయడం, లైటింగ్, ఇతర సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించాలని సూచించారు. మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా పారిశుధ్యంపై **మిగతా 8లో**

### అట్టడుగు వర్గాల విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత చాకలి చాకలి ఐలమ్మ

# ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్
- చాకలి ఐలమ్మ కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేతలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**
భూమికోసం భుక్తి కోసం అగ్రవర్ణాల నుండి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ వీర వనిత యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ బి ఆర్ఎస్ సీనియర్ నేత, జూపల్లి సందీప్ రావు,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూర శ్యామ్, మాజీ సర్పంచ్ కోడంఅజయ్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి సూచించారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని, సుల్తానాబాద్ మున్సిపల్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ అగ్రవర్ణ పెత్తందారుల కబంధ హస్తాల నుండి విముక్తి పొందుటకు అట్టడుగు వర్గాలను ఏకం చేసి భూస్వామ్య వ్యవస్థను మట్టుపెట్టిన గొప్ప తెలంగాణ ధీరురాలని వారు కొనియాడారు. అలాంటి గొప్ప యోధురాలి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవడం అదృష్టముగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూపల్లి సందీప్ రావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కోడం అజయ్, పారుపల్లి వనపర్తి, సుర శ్యామ్, రజక సంఘం నేతలు నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి మైసయ్య, నిట్టూరి అంజయ్య, బిఆర్ఎస్ నేతలు మియాపురం శ్రీనివాస్, ఆరేపల్లి సరేష్, నిట్టూరి రాజేశం,



తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలకు రండి

### వేములవాడ పట్టణంలో జరిగే వేడులకు హాజరుకావాలంటూ కేంద్రమంత్రి బండికి ఆహ్వానం



**వేములవాడ, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలో శనివారం జరగబోయే సద్దుల బతుకమ్మ వేడుకలకు రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ని బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేములవాడ బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు రేగుల రాజ్‌కుమార్, బచ్చు వంశీ, వాసం మల్లేశం యాదవ్, జవ్వాజి శేఖర్, రేగుల శ్రీకాంత్, కీసర యశ్వంత్ తదితరులు బండి సంజయ్‌ను కలసి వేడుకలకు విచ్చేయాలని కోరారు.వారు మాట్లాడుతూ, సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా, మహిళల ఆరాధన ఉత్సవంగా ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రమంతటా బతుకమ్మ పండుగ 9 రోజులకు జరిగితే వేములవాడలో మాత్రం 7 రోజులకు నిర్వహించడం ఆనవాయితీ అని అన్నారు.ఈ ఏడాది వేడుకలను మరింత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకల్లో పాల్గొనేందుకు హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా వేములవాడ పట్టణంలో భారీగా భక్తులు, మహిళలు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

## పలువురు నాయకులు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని పలువురు నాయకులు వేడుకున్నారు. దేవీ శరన్నవ రాత్రోత్సవాల్లో భాగంగా శక్రవారంమహాత్మాగాంధీనగర్‌లో గల దుర్గాదేవీ పూజ కార్యక్రమ ంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు, కార్మిక కుటుం బాలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండా లని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యు లు, గాంధీనగర్‌లో ఆలయ కమిటీ అధ్యక్షుడు కందికట్ల సమ్మయ్య, గంధం సాంబశి వరావు, నర్సింహరెడ్డి, మాధవరెడ్డి, అనిల్, రాంబాబు, తిరుపతి, రాజు, మహిళలలు పాల్గొన్నారు.

## యోగా, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రయ్య



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 26 (జనంసాక్షి)** :యోగ వాకర్స్ గ్రూప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మిట్టపల్లి చంద్రయ్యను ఎన్నుకున్నారు. శుక్రవారం అబ్దుల్ కలాం స్టేడియంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎనిమిదవ కాలనీలో "ఏపీజే అబ్దుల్ కలాం యోగ, వాకర్స్ అసోసియేషన్" స్థాపించడానికి తీర్మానించి అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా పున్నం సంపత్, జనరల్ సెక్రెటరీ సందనవేన కుమార్, జాయింట్ సెక్రెటరీ రాపాల సారయ్య, ట్రెజరర్ బాదే శంకర్, సభ్యులుగా తాళ్లపల్లి నారాయణ, కర్రె తిరుపతి, ముస్కె శ్రీనివాస్, రేషవేణి కేశవులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ... సభ్యుల సంక్షేమం గురించి పాటుపడడం, సభ్యులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండడానికి వారికి యోగా, వాకింగ్ మెడిటేషన్‌లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాక స్టేడియంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకై కృషి చేయడం, పచ్చదనం పరిశుభ్రతల గురించి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టడం, యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని, వివిధ పండుగలను సామూహికంగా సెలబ్రేట్ చేసుకోవడం, వివిధ టెంపుల్స్ లో జరిగే కార్యక్రమాల్లో స్వచ్ఛంద సేవలు పాల్గొంటమాని తెలిపారు.

# పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామానికి చెందిన గుమ్మడి సాయి చరణ్ కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. సాయి చరణ్ నిమ్స్ ఆస్పత్రిలో అనారో గ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మహేందర్ యాదవ్ శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సద రు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవా దాలు తెలియజేశారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహితకు సన్మానం

**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ కు ఇటీవల సామాజిక సేవకు గుర్తింపుగా మథర్ థేరిస్సా అవార్డు అందుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శు క్రవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సయ్యద్ సయిూద్ అన్వర్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ముస్తాక్, అంబీరు శ్రీనివాస్, రంగు సత్యనారాయణ గౌడ్,ఎం. ఏ రఫీక్, నగునూరి నర్సయ్య గౌడ్, అనవేన లక్ష్మీరాజం, జంగపల్లి శ్రీనివాస్, చింతపండు మధు, చాట్ల గట్టయ్యలు పాల్గొన్నారు.



# సహకార సంఘాలతో వ్యాపార వైవిధ్యం సాధ్యం



**మంథని, (జనంసాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారానే వ్యాపార వైవిధ్యం సాధ్యమవుతుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన 87వ సర్వ సభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, సహకార సంఘాలు ఆకాశమే హద్దుగా ఏ వ్యాపారమైనా చేయవచ్చని అన్నారు. ఇందులో భాగంగానే ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ గుంజపడుగు గ్రామా శివారులో 4 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించారని అన్నారు. రూ.3.50కోట్లతో ఏర్పాటు చేసే సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంఘానికి సంవత్సరానికి సుమారు 50లక్షల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల పదవి కాలాన్ని రెండు మార్లు పెంచి తమపై ఎంతో బాధ్యతను పెంచిందని అన్నారు. బి గ్రేడ్ లో కొనసాగుతున్న మంథని సహకార సంఘం 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఏ గ్రేడ్ లోకి వచ్చిందని అన్నారు. అలాగే గతం లో ఎప్పుడు కూడా సంఘ సభ్యులకు డివిడెండ్ ఇవ్వలేదని, సంఘ చరిత్రలోనే తమ పాలకవర్గం మొట్టమొదటి సారి డివిడెండ్ ప్రకటించిందని అన్నారు. సహకార సంఘం పురోభివృద్ధికి తాము, తమ పాలకవర్గం అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. కరోనా లాంటి విపత్తు కాలం లో కూడా సహకార సంఘ ద్వారా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సహకార సంఘం లో నూతన ఒరవడి సృష్టిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సంఘం ద్వారా నాగారం శివారు లో రైస్ మిల్ ఏర్పాటుకు అన్ని అనుమతులు లభించాయని, రహదారి సమస్య పరిష్కారం కాగానే మిల్లు నిర్మాణ పనులు చేపడుతామని అన్నారు. సహకార సంఘం ద్వారా గత సీజన్ లో కంటే ఈ సారి ఎక్కువగానే యూరియా అంది%శీ%చడం జరిగిందని అన్నారు. ఇతర ప్రాంతాల్లో యూరియా కొరత ఉన్నప్పటికీ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ కొరత లేకుండా తగు చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సంఘ జమఖర్చులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సంఘ చైర్మన్, కార్యదర్శి ఓపిగ్గా సమాధానాలు ఇచ్చారు. మొట్టమొదటి సారిగా సంఘానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, డైరెక్టర్ మేదరవేన ఓదెలు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, మాచిడి రాజుగౌడ్, ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిముర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్. దాసరి లక్ష్మి-మొండయ్య. ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, టీజీఈఆర్సి సలహాదారు' శశిభూషణ్ కాచే, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, భూడిద గణేష్, బెజ్జంకి డిగంబర్, రామడుగు మారుతీ, నామని సుగుణ, నాగుల రాజయ్య, ఎరుకల ప్రవీణ్,గొల్లపల్లి శ్రీనివాస్,సాదుల శ్రీకాంత్, బడికెల లింగయ్య, పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు అందజేత



**రాయికల్ సెప్టెంబర్ 26(జనం సాక్షి):**రాయికల్ మండలంలోని రా మాజీపేట గ్రామానికి చెందిన నిరుపేద కొంతం గంగారం పశువుల కాపరిగా పనిచేస్తు జీవించేవారు అతని స్వంత ఇల్లుకూడ లేదు దాం తో సంఘ భవనం దగ్గర చిన్న పాకలో జీవిస్తున్నారు గత కొన్ని రో జుల క్రితం తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్ రాగా అతనికి కాళ్లు చచ్చుపాడి పోయి చేతులు పనిచేయడానికి సహకరించక పోవడంతో వైద్యానికి రోజు వారి భోజనం సరుకుల కోసం దాతలకు విజ్ఞప్తి చెయ్యగా అతని పరిస్థితి తెలుసుకున్న రాయికల్ పట్టణానికి చెందిన కడకు ంట్ల జగదీశ్వర్ నిత్యావసర సరుకులు బియ్యం ,కూరగాయలు ,పప్పు నూనె తదితర నెలసరి సామాగ్రి అందజెయ్యగా ఎద్దండి ముత్యంపు రాజా రెడ్డి ,మాజీ సర్పంచ్ వాసరి రవి లు కొంత నగదు అందజేశా రు మరింత మంది దాతలు ముందుకచ్చి ఈ అభాగ్యునికి సహాయం చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కల్లెం శ్రీనివాస్ ,బొమ్మకంటి ,చింతకుంట సాయికుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు

**ముత్తారం సెప్టెంబర్ 26(జనంసాక్షి)** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముత్తారం మండలం ఖమ్మంపల్లి,అడవి శ్రీరాంపూర్, లక్కారం గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత శుక్రవారం ఐదవ రోజు మహాలక్ష్మి దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్బంగా ఖమ్మం పల్లి గ్రామం లో లీడర్ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి వద్ద కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజలు చేశారు.ఈ కార్యక్రమం యూత్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజేశం తోపాటు మహిళలు పాల్గొన్నారు..





## వ్యాపార రంగంలోకి సహకార సంఘం

**మంథని, (జనంసాక్షి) :** వ్యాపార రంగంలోకి కమాన్ పూర్ మండల సహకార సంఘం అడుగు పెట్టనున్నట్లు సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ సహకార సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని చైర్మన్ భాస్కర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. సహకార సంఘం నూతన భవనానికి మారిన వెంటనే సహకార సంఘం ఆధ్వర్యంలో పేపర్ ప్లేట్స్ తయారీ, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఈ సమావేశంలో తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ సమావేశంలో వాయిదా నిండిన రుణాలపై చట్టరీత్యా చర్యలు తీసుకొనడం కొరకు తీర్మానం చేశారు. ఈ సర్వ సభ్య సమావేశంలో సీఈఓ తిమ్మరాజు సంతోష్ కుమార్, వైస్ చైర్మ న్ తిరుపతి, డైరెక్టర్లు సైన్ల సత్యం, వరాల నరసింగం, గుండెటి శ్రీ మూర్తి,అడ్వాలఊదరి నరేష్, బానోతు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సుందరం ఫౌండేషన్



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండలం నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన అగ్గిమల్ల కిష్టయ్య ఒక్కగానొక్క కుమారుడు అగ్గిమల్ల శ్రీనివాస్ శుక్రవారం ఉదయం అనారోగ్యం తో మరణించిన విషయం నాగారం కారోబార్ సతీష్, పోట్ల శంకరన్న ద్వారా తెలుసుకున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 2000 రూపాయలు ఆర్థిక సాయం వారి తండ్రి కి అందజేసారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్ తో పాటు పోట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**రాయికల్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో శుక్రవారం రోజున రజక యువజన సంఘం ఆధ్వర్యంలో వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథుగారాయికల్ మండల తాహసిల్దార్ నాగార్జున, జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావసంత, అతిథులు విచ్చేసి వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు తహసీల్దార్ నాగార్జున మరియు జగిత్యాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావసంత మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతి రేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి. నిజాం పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ఆమెకు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించింది. ఐలమ్మ 1895లో జన్మించి, 1985 వరకు జీవించారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర ఎంతో ఉంది. ఆమె జయంతిని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ప్రారంభ జీవితం పరిస్థితులు జననం, చాకలి ఐలమ్మ 1895, సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మిం చారు. వివాహం, ఆమె 14 ఏళ్ల వయసులో జనగామ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన నరసయ్యని వివాహం చేసుకు న్నారు. ఆర్థిక నేపథ్యం, ఐలమ్మ ఒక ఆర్థికంగా వెనుకబడిన చాకలి (బట్టలు ఉతికే) కుటుంబానికి చెందిన వారు. భూ పోరాటంలో పాత్ర విస్నూర్ దేశ్‌ముఖ్ పై పోరాటం, తెలంగాణ ప్రాంతం లోని జమీందార్లైన విస్నూర్ దేశ్‌ముఖ్‌కి వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ముఖ్యమైంది. ఆదాయ హక్కు, భూస్వాములు తమ భూమి లోని పంటను స్వాధీనం చేసుకునేవారు. అటువంటి సమయంలో, ఆంధ్ర మహాసభ సభ్యుల సహాయంతో, ఐలమ్మ తన పంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడింది. స్ఫూర్తి, ఈ ధీరమైన చర్య అనేక మందికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటానికి స్ఫూర్తినిచ్చింది. ఐలమ్మ ప్రాముఖ్యత మహిళా ధైర్యం, ఐలమ్మ ధైర్యం సామాజిక ఆధునిక పరిణామాల్లో స్త్రీల శక్తికి ప్రతీకగా నిలిచింది. తొలి భూ పోరాటం, ఆమె చేసిన పోరాటం తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికింది. ప్రభుత్వ గుర్తింపు, ఆమె చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది అని అన్నారు. వ్యవస్థపై తిరుగుబాటు చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘనమైన నివాళి అర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్, విద్యుత్ శాఖ అల్లీపూర్ లైన్ ఇన్స్పెక్టర్ జి అర్జున్, సింగిల్ విండో చైర్మన్ యాదవనేని రాజలింగం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎం ఏ ముఖీద్, మాజీ ఎంపిటిసి మోర విజయలక్ష్మి వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్ రాచమదుగు సాగర్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ గ్రామ నాయకులు చిలుముల గంగారం, సుతారీ తిరుపతిరెడ్డి, రత్నాకర్ రావు, రాజగోపాల్, అనుమల్ల రాజ్ కుమార్ రజక సంఘ సభ్యులు రచక యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతి పదికన యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం



**మేడిపల్లి,సెప్టెంబర్26(జనంసాక్షి):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా ప్రాతి పదికన ప్రభుత్వాల పరంగా,పార్టీల పరంగా,కుల సంఘాల పరంగా యాదవులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని యాదవ సంఘం అడహాక్ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనంలో నిర్వహించారు.. సమావేశంలో జిల్లా ముఖ్య సలహాదారు చిర్రం ప్రకాష్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామాంజనేయులు,పన్నాల హరీష్, అరికంటి సాగర్, అలిశెట్టి బుచ్చి రాములు,బర్ల మధు,చెండి కొమురయ్య, బండ శేఖర్,గంగణవేని శంకర్, జక్కుల రాజేష్ జగిత్యాల పట్టణ నాయకులు.బడే అనిల్, మానుక కన్నయ్య,నీలం మోహన్,వెంకటేష్ లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం జగిత్యాల పట్టణంలోని ఉప్పరి పేట యాదవ సంఘ సభ్యులు మొత్తం 102 మంది,సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ..ఈ కార్యక్రమంలో..ఉప్పరి పేట యాదవ సంఘ పెద్ద మనుషులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ముత్తారం సెప్టెంబర్ 26(జనంసాక్షి)**ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలోని ఎస్సి కాలనీలో సిఆర్ఆర్ నిధులతో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్డు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తీరుపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పెదుగ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిందం సదానందం,బుర్ర రవీందర్, సింగనవేన సమ్మయ్య,కలవేన లింగయ్య,గూట్ల శంకర్,సాగర్ల మల్లేష్,బల్ల సమ్మయ్య, కల్లేపల్లి భాస్కర్,పెరుక దేవేందర్,రామగాళ్ల కొమురయ్య, పత్యం అర్జున్,ఇనుముల ఓదెలు తోపాటు తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాతను దర్శించుకున్న తాసిల్దార్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవల్లో ఐదవ రోజు అమ్మ వారు శ్రీ లలిత త్రిపుర సుందరి మాత రూపంలో దర్శనం ఇచ్చారు. ఆ తర్వాత నిత్య పూజ నిర్వహించి, పూజకు వచ్చే మహిళలచే కుంకుమ అర్చన నిర్వహించారు. శుక్రవారం కమాన్ పూర్ఎమ్మార్వో వాసంతి , ఆర్ఐ స్రవంతి, వారి ఆఫీ సు సిబ్బంది దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజ లు చేశారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన నాయకులు,భక్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తలపై అవగాహన



**ముస్తాబాద్ సెప్టెంబర్ జనం సాక్షి 26** రాష్ట్ర ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల పట్ల నిబంధనలు పాటిస్తూ జాగ్ర త్తగా విధులు నిర్వహిం చాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్యాలు పేర్కొన్నారు ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు పిఓఓపిఓలకు శుక్రవారం ఒకరోజు అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఎన్నికల విధుల పట్లఅవగాహన కల్పించారు పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డివిజనల్ అధికారి వీరభద్రయ్య, ఎంపీడీవో లచ్చులు, సూపర్డెంట్ వినోద్ కుమార్, ఎన్నికల అధికారి అంజయ్య ఎంపిఓ వజిత్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :**ప్రభు త్వజూనియర్ కళాశాల జమ్మికుంట లో ఇంటర్ విద్యాకమిషనర్ ఆదేశాల మేరకు మేగా పేరెం ట్స్,టీచర్స్ మీటింగ్ నిర్వహించామని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అదిక సంఖ్యలో పాల్గొన్నారని వీరికి విద్యార్థుల హాజరు శాతం,గ్రేడింగ్ ను తెలిపా మన్నారు .ఇలాంటి కార్యక్రమాలకు తల్లిదండ్రులు హాజరు కావడం వలన వారి పిల్లలలో మానిటరింగ్ పెరిగి మంచి ఫలితాలను సాధించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంకు హాజరు అయిన పేరెంట్స్ కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సిహెచ్.విశ్వనాథరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జూలపల్లికి 35 ఎల్ఈడి లైట్లు అందించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం లోని జూలపల్లి గ్రామంలో ప్రజల అవసరాలను దృష్టి లో ఉంచుకొని వీధి దీపాల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహా రాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ సహకా రంతో జూలపల్లి గ్రామ ప్రజల అభ్యర్థనను నెరవేర్చుతూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్‌కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శికి 30 వాట్స్ సామర్థ్యం గల 25 ఎల్ఈడి వీధి దీపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెబల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో వెలుతురు సమస్యలు తొలగి ప్రజలకు రాత్రి వేళల్లో భద్రత, సౌకర్యం కలుగుతు ందని, పిల్లలు, విద్యార్థులు, మహిళలు సురక్షితంగా సంచరించేందుకు ఇది ఉపయోగ పడుతుందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుం డుతుందని తెలిపారు. అలాగే ప్రజల అభ్యున్నతి కోసం మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీను బాబు ఎల్లప్పుడూ కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాకమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వీరనారిచాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంథని డివిజన్ అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కమాన్పూర్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసి కమాన్పూర్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ మల్లు, జూల పల్లి మాజీ ఉపసర్పంచ్ సాయికుమార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అనవేన భూమ య్య, జూలపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు అనగానే దేవేందర్ పాల్గొన్నారు.

## వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు రజక సంఘం అధ్యక్షులు బాల భూదయ్య. గూడెపు రవి. ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలకు మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్. మండల అధ్యక్షులు హమీద్. గంట అశోక్ పాపగారి వెంకటస్వామి గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధీరత్వానికి, తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి నిరంకుశ పాలనపై దండెత్తిన చాకలి ఐలమ్మ పోరాటం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు బాల భూదయ్య. మండల ప్రధాన కార్యదర్శి గూడెపు రవి. ఉపాధ్యక్షులు దీటి నరసింహులు. కోశాధికారి రమేష్. అశోక్. మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్. మండల అధ్యక్షులు హమీద్. పాపగారి వెంకటస్వామి గౌడ్. బిజెపి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్. మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్. వివిధ పార్టీల నాయ కులు కార్యకర్తలు రజక సంఘం సభ్యులు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత కు ఘనంగా పూజలు



**గంభరావుపేట సెప్టెంబర్ 26 (జనం సాక్షి ):**గంభీరావుపేట మండల కేంద్రం లోని ఆదర్శ మున్నూరు కాపు సంఘం లో శుక్రవారం రోజు నవదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మ వారికి ఘనంగా పూజలు నిర్వహించారు, తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో రాజశేఖర్, నవీన్, సతీష్, జస్వంత్, సుమన్, కౌశిక్, సంతోష్, శ్రీ రాజ్, భాస్కర్,భక్తులు పాల్గొన్నారు

## ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి



**జమ్మికుంట, సెప్టెంబర్ 26 ( జనం సాక్షి):**హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు తో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు కలిసి జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రథమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు కమ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని మెమోరాండం ఇచ్చారు. దీనికి స్పందించిన మంత్రి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి జమ్మికుంటలో కోర్టు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదుల కు హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వంగల పవన్ కుమార్,ఏబూసి లింగారెడ్డి,నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజూరాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్,రవిగాంటి మధుబాబు, పిట్టల రాజేష్, అబ్బరవేణి రాజ కుమార్,యంగల లింగ మూర్తి,వంశీకృష్ణ గూడెపు,గుండ వరప్రసాద్,మారపల్లి గోపరాజు రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం

**గాంధారి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**గాంధారి మండలం రైతు వేదిక నందు గ్రామపంచాయతీ ఎలక్షన్ కి సంబంధించి ప్రిసైడింగ్ ఆఫీసర్ లకు ట్రైనింగ్ ఇస్తున్నారని మొత్తం 96 వివో లు ఉంటే 92 సభ్యులు హాజరు అయ్యారని,ఎంపిడిఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీహరి, టిఓటి లు, శ్రీహరి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా 157 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర, వెల్లడిసెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సీఈఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 157 మొబైల్ ఫోన్లను సుమారు 25 లక్షల విలువగల స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులభంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్.ఎస్.ఐ బాలరాజు, 06 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గత 7 రోజులలో ఈ టీం అధికారులు 157 ఫోన్ లను రికవరీ చేయడం మరియు ఇప్పటి వరకు ఈ టీం అధికారులు 938 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది.సి ఈ ఐ ఆర్ పోర్టల్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 3862 ఫోన్ లను రికవరీ చేయడం మరియు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా 157మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ. బాలరాజ్ ను సంప్రదించి 8712686114 ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరని తెలిపారు.

## బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణం లోని ఆర్ అండ్ బి కార్యాలయం ఎదురుగా గల చాకలి ఐలమ్మ విగ్రహం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ చందర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రతీక అని బహుజన సమాజానికి ధైర్యం, పోరాటస్ఫూర్తి నింపిన మహనీయురాలు. ఆమె త్యాగం, వీరస్వభావం తరతరాలకు ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, రాజయ్య, శ్రీకాంత్, స్వామి, పవన్, అశ్వక్, నరేష్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి బీసీ సం ఘం నాయకులు సాప సంఘం నాయ కులు, జిల్లా అధికారులుపలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :**తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వినాయక్ నగర్ లో గల విగ్రహానికి ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్, ఇతర జిల్లా శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ జయంతి వేడుక జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, సహాయ అభివృద్ధి అధికారి గంగాధర్, రజక కులాల అధ్య క్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.





## పోచారం హనుమాన్ ఆలయంకు అలారం మైక్ సెట్ వితరణ

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 26 జనం సాక్షి....**మండలం పోచారం గ్రామ మాజీ సర్పంచ్ కలాలి నర్సాగౌడ్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్దకు ప్రతి గంట గంటకు అలారంతో పాటు వివిధ రకాల దైవభక్తి శ్లోకాలు గ్రామస్తులకు వినిపించేలా అలారంతో కూడిన మైక్ సెట్టు శుక్రవారం గ్రామాభివృద్ధి కమిటీకి అందజేశారు .సుమారు 45 వేల,,విలువగల మైక్ సెట్ ద్వారా గ్రామంలో హిందుత్వాన్ని పెంపొందించుతూ భక్తి మార్గంలో నడిపించడానికి ఈ అలారం ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంచి మనసుతో దృఢ సంకల్పంతో ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ముందుకు వచ్చిన నర్సాగౌడ్ను గ్రామ అభివృద్ధి కమిటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాబురావు,గ్రామ కమిటీ సభ్యులు పుండరీకం ,సంగమేశ్వర్,సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కిరణ్ కుమార్, నరసింహారెడ్డి ,జగన్ రెడ్డి, రమేష్,బాలకృష్ణతో పాటు గ్రామ పెద్దలు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ సెప్టెంబరు 26 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దీటి సత్తయ్య మాట్లాడుతూ చాకలి ఐలమ్మ చేసినటువంటి సేవలు తెలంగాణ ప్రజలు మర్చిపోలేరు ఆమె యొక్క పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో ముద్రించాలి ప్రభుత్వం దొరల గడీలను బద్దలు కొట్టిన ఏకైక మహిళ చాకలి ఐలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, ఎస్సై గణేష్, దీటి నరసింహులు, పున్నమి అనిల్, బాలయ్య, శివ, బాలయ్య దేవయ్య, గీస భిక్షపతి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# నా భూమి సర్వే నంబర్లు నాకే కేటాయించాలి

## సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేత



**ఆర్మూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** సంవత్సరాలుగా తనకు చెందిన వ్యవసాయ భూమి రెండు సర్వే నంబర్లను మార్పిడి చేసుకున్నారని అధికారులు విచారణ జరిపి సర్వే నంబర్లు కేటాయించాలని పడగెల గ్రామ రైతు బద్దం నడిపి గంగాధర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియకు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆర్మూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాధితుడు తన మొర వినిపించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలో సర్వేనెంబర్ 657/2అ లో ఒక ఎకరం 30 గుంటలు, 657/3ఆ లో ఒక ఎకరం 15 గుంటలు తన పేరా ఉండేదన్నారు. 3 ఎకరాల 5 గంటల వ్యవసాయ భూమికి చెందిన స్థలానికి చెందిన సర్వే నంబర్లను అంగు సునీత పేరుపై అధికారులు మార్పిడి చేశారని వివరించారు .ఇప్పటివరకు తనకు ధరణి పాస్ పుస్తకం సైతం ఇవ్వలేదన్నారు.అదే గ్రామంలో 657/2ఆ లో 11 గుంటలు,657/3అ లో ఒక ఎకరం 6 గుంటల పట్టా స్థలాన్ని అసైన్మెంట్ స్థలంగా అధికారులు రికార్డులలో నమోదు చేశారని చెప్పారు. పహాని రికార్డులలో పట్టా ఉన్న 2012లో అధికారులు అసైన్మెంట్ భూమిగా నమోదు చేశారన్నారు.అనేక సంవత్సరాల నుంచి తన వ్యవసాయ భూమికి ఉన్న సర్వే నంబర్లను అంగు సునీతకు ఏ విధంగా మార్పిడి చేశారని ఆయన ప్రశ్నించారు.సునీతకు ఏ విధంగా ఈ సర్వే నంబర్లు వచ్చాయో అధికారులు విచారణ చేసి తిరిగి తనకు ఆ సర్వే నెంబర్లు కేటాయించాలని బాధితుడు సబ్ కలెక్టర్ ను కోరాడు.విచారణ జరిపి తగు న్యాయం చేస్తారని సబ్ కలెక్టర్ బాధితుడికి వివరించాడు.

## ఉషు ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు గంభీరావుపేట క్రీడాకారుల ఎంపిక



**గంభీరావుపేట సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడా సమైక్య అద్వర్యం లో జరిగిన ఉషు అండర్ 17 మరియు 19 బాలబాలికల ఎంపిక పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన క్రీడాకారులు ఉషు లో సన్ డ అండర్ 19 బాలికల విభాగంలో -40 అశ్విని, -48 కనక లక్ష్మి -60 శ్రీవాణి మరియు బాలుర విభాగం లో -80 శశిధర్ లు అండర్ 17 బాలికల విభాగం లో -36 కే జి విభాగం లో సాన్విత, -45 కేజీ విభాగం లో అనూష, - 70 కేజీ విభాగం లో అఖిలాండేశ్వరి, మరియు బాలుర విభాగం లో -40 కేజీ విభాగం లో రాహుల్, -45 కేజీ విభాగం లో శ్రీరామ్, -48 కేజీ విభాగం లో శశిధర్ లు ఎంపికయ్యారు అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఉషు కార్యదర్శి విక్రం తెలిపారు. ఈ నెల 26 నుండి 27 వరకు నెల్లికుదురు లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని విక్రం తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక అయిన క్రీడాకారులను మరియు కోచ్ విక్రం ని డి వై ఎస్ ఓ అజ్మీరా రాం దాస్, సిరిసిల్ల ఎస్ జి ఎఫ్ కార్య దర్శి నర్ర శ్రీనివాస్ రెడ్డి, గంభీరావ ుపేట ఎం ఈ ఓ గంగారాం, దమ్మన్నపేట మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల పి ఈ టి లు బాను, మంజుల, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, గంభీరావుపేట వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ అభినందించారు.

# సైదాపూర్‌లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సైదాపూర్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**సైదాపూర్ మండలంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో గ్రామంలో శుక్రవారం రోజున రజక సంఘం మండల అధ్యక్షులు పున్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు సోమరపు రాజయ్య గోపిరాజు సమ్మయ్య మునిగంటి సమ్మయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.చాకలి ఐలమ్మ తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతి రేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరనారి. నిజాం పాలనలో విస్నూర్ దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ఆమెకు స్ఫూర్తిదాయకమైన చరిత్రను అందించింది. ఐలమ్మ 1895లో జన్మించి, 1985 వరకు జీవించారు. తెలంగాణ ఉద్యమాల్లో ఆమె పాత్ర ఎంతో ఉంది. ఆమె జయంతిని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది.చాకలి ఐలమ్మ 1895, సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా రామపర్తి మండలం కిష్టాపూర్ గ్రామంలో జన్మించారు. వివాహం, ఆమె 14 ఏళ్ల వయసులో జనగామ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన నరసయ్యని వివాహం చేసుకున్నారు. ఆర్థిక నేపథ్యం, ఐలమ్మ ఒక ఆర్థికంగా వెనుకబడిన చాకలి (బట్టలు ఉతికే) కుటుంబానికి చెందిన వారు. భూ పోరాటంలో పాత్రవిస్నూర్ దేశ్‌ముఖ్ పై పోరాటం, తెలంగాణ ప్రాంతం లోని జమీందార్లైన విస్నూర్ దేశ్‌ముఖ్‌కి వ్యతిరేకంగా ఆమె చేసిన తిరుగుబాటు ముఖ్యమైంది. ఆదాయ హక్కు, భూస్వాములు తమ భూమి లోని పంటను స్వాధీనం చేసుకునేవారు. అటువంటి సమయంలో, ఆంధ్ర మహాసభ సభ్యుల సహాయంతో, ఐలమ్మ తన పంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలబడింది. అనేక మందికి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటానికి ప్రాముఖ్యత , ఐలమ్మ ధైర్యం సామాజిక ఆధునిక పరిణామాల్లో స్త్రీల శక్తికి ప్రతీకగా నిలిచింది. ఆమె చేసిన పోరాటం తెలంగాణలో తొలి భూ పోరాటానికి నాంది పలికింది. ప్రభుత్వ గుర్తింపు, ఆమె చేసిన సేవలను గుర్తించి, తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది అని అన్నారు. వ్యవస్థపై తిరుగుబాటు చేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు అనంతరం స్వీట్లు పండ్లు పపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తిప్పారపు రమేష్ పరకాల నారాయణ నెల్లి రాములు మునిగంటి రాజ కొమురయ్య గాలపాక కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కథలాపూర్ సెప్టెంబర్ 24 (జనం సాక్షి)**కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 43 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన 15,27,500 రూపాయలను మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది, ఇట్టి కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తోట్ల అంజయ్య, మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మేదరవేణి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆఫీస్, రాష్ట్ర చేనేత కార్యవర్గ సభ్యుడు పులి హరిప్రసాద్, మండల్ ఉపాధ్యక్షుడు వేగ్గారాపు శ్రీహరి, రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ రెడ్డి, మండల్ కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి,బీసీ సెల్ లింగ గౌడ్, కరపు గంగాధర్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, మండల యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ,తలారి మోహన్, అంగ మహేష్, ముధం శేఖర్, మట్టరపు నర్సయ్య, పాల నవీన్, సత్యనారాయణ, అరుణ్, లవన్ కుమార్, భూపెల్లి సాయాబు, గంగారం, తిరుపతి, ప్రేమ్ కుమార్, కూన సూర జ్, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ధిక్కార స్వభావాన్ని చాటి చెప్పాయి. తెలంగాణ మట్టిలోనే పోరాటతత్వముందని చెప్పడానికి ఐలమ్మ జీవితమే నిదర్శనం.వీరనారి చాకలి ఐలమ్మ గారు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం. ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ యోధురాలికి కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ తరపున బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ నివాళులు. అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు జాకంటి ప్రబాకర్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో మట్టి కరువైంది ఎద్దండి నరసింహారెడ్డి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ శాఖ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి.ట్టికి ఒక సామాన్యుడు ఇల్లు కట్టుకోవాలంటే బరం తిప్పడానికి మట్టి పర్మిషన్లు కావాలంటూ సామాన్య ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న ప్రభుత్వ అధికారులు పేర్కొన్నారుసామాన్యుడు ఇల్లు కట్టుకుంటే ప్రజాపాలన ప్రభుత్వం వారికి చుక్కలు చూపెడుతున్నారని మండల కేంద్రంలో ఏ గ్రామంలోనైనా ఇల్లు కట్టుకోవాలంటే మట్టికి అనుమతి కావాలంటున్నారు. అధికారులు అదేవిధంగా ఇసుకకు కూడా అనుమతి కావాలంటున్నారు. ఇసుక అనుమతులు తీసుకున్నప్పటికీ మట్టి అనుమతులు కూడా తీసుకోవాలంటున్నారు .మట్టి అనుమతుల కోసం మండలంలోని ఏ అధికారి దగ్గరికి వెళ్లిన మట్టి అనుమతులు మేము ఇవ్వడం లేదంటూ జిల్లా కేంద్రానికి వెళ్లి జిల్లా అధికారుల అనుమతులు తీసుకొని రావాలని చెప్తున్నారు అని ఇల్లు నిర్మించుకునే అధికారం ప్రజలకు లేకుండా పోయింది. ప్రజా పాలనలో ఇసుక మట్టి రెండు అనుమతుల కోసం ప్రతినిత్యం ఆఫీసుల చుట్టూ తిరుగుతూన సామాన్య ప్రజలు ఇప్పటికైనా అధికారులు ప్రజలకు సహకరించి మట్టి హనుమతుల ఇవ్వాలని అధికారం కోరుతున్న బిఆర్ఎస్ నాయకులు శీలం స్వామి, పడి ఆంజనేయులు, కోడె శీను, పాల్గొన్నారు

## తెలంగాణ మోడల్ స్కూల్, గోపాల్‌పేట విద్యార్థులచే దసరా సెలవుల్లో వృత్తిపరమైన ఇంటర్న్‌షిప్‌లు



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 26 జనం సాక్షి..**మండల కేంద్రంలోనీ గోపాల్‌పేటలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లోని ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు దసరా సెలవుల్లో బ్యూటీ, వెల్నెస్ మరియు మీడియా,ఎంటర్‌టైన్‌మెంట్ ట్రేడ్ లలో వృత్తిపరమైన ఇంటర్న్ షిప్ లను పొందుతున్నారు.మోడల్ స్కూల్స్ లో వృత్తిపరమైన కోర్సులు అభ్యసించే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి కార్యకలాపం.ఈ కార్యక్రమం తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందనీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ తెలిపారు.మా వృత్తిపరమైన శిక్షకులు సాయి కుమార్ మరియు రమ్యకృష్ణ పర్యవేక్షణలో మెదక్ మరియు గోపాల్‌పేటలో మొత్తం 22 మంది విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లు చేస్తున్నారనీ తెలిపారు.ఈ కార్యక్రమం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడుతుంది మరియు వారికి నిజమైన కార్యాలయానికి పరిచయం కల్పిస్తుంది.ఇంటర్న్‌షిప్‌లు పూర్తయిన తర్వాత విద్యార్థులు సర్టిఫికేట్ అందుకుంటారనీ ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ తెలిపారు.

## ఘనంగా దుర్గాదేవి బోనాల పండుగ



**కథలాపూర్ సెప్టెంబర్ 26 (జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా దేవి శరన్నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా బోనాల పండుగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి బోనాల కార్యక్రమంలోని మాతలు మహిళలు భక్తులు పాల్గొని బోనంని ఇంటి నుండి డబ్బు చెప్పులతో పలు వీధులలో నుండి అమ్మవారి మండపానికి చేరుకొని వారి యొక్క బోనాలు సమర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మరియు భూషణరావుపేట గ్రామ పవర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది.

## మరిమడ్లను అభివృద్ధి చేయండి

### కేంద్రమంత్రి బండిని కోరిన మరిమడ్ల బీజేపీ నాయకులు

**కోనరావుపేట(జనంసాక్షి):** కేంద్రమంత్రి బండి సంజయ్‌ను మరిమడ్ల గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం ఆ గ్రామ బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. దీనికి కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుమ్మరి దిలీప్. మాజీ ఎంపీటీసీ కోనేటి రేణుక గంగాధర్.బొల్లం శ్రీనివాస్. బూతు అధ్యక్షుడు మాట్ల రమేష్ తోట్ల వినోదు తోట్ల అరుణ పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలి

### జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావ్



**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని జిల్లా సహకార సంఘం అధికారి శ్రీనివాస్ రావు స్పష్టం చేశారు. శుక్రవారం బోధన్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 2025.26 ఖరీఫ్ సీజన్ రైతుల నుండి ధాన్యం కొనుగోలు విషయంలో బోధన్ డివిజన్ స్థాయి సహకార సంఘాల కార్యదర్శులు, టాబ్ ఆపరేట్ లకు వరి కొనుగోలు సన్నాహక సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, బోధన్ డివిజన్ సహకార సంఘాల వారు ధాన్యం కొనుగోలు కొరకు సిద్దంగా ఉండాలని అందుకు కావలసిన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓపిఎంఎస్ పద్ధతి ద్వారా కొనుగోలు కొరకు సివిల్ సప్లై టెక్నికల్ అధికారిచే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోధన్ వ్యవసాయ శాఖ ఏడిఏ ఎండీ అలీమ్, బోధన్, నవీపేట క్లస్టర్ అధికారులు ఎ రవీందర్, రమావతి, సివిల్ సప్లై టెక్నికల్ అధికారి నరేందర్, ఏఈవోలు, సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు, అరుణ్, అశోక్, అలీమ్, సంఘాల కార్యదర్శులు, టాబ్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బాన్సువాడలో తల్లిదండ్రులు, అధ్యాపకుల ఆత్మీయ సమావేశం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** :కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ అసద్ ఫారుఖ్ ఆధ్వర్యంలో లిఅధ్యాపకులు మరియు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎమ్)లి నిర్వహించారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లికళాశాల ప్రిన్సిపాల్ అసద్ మాట్లాడుతూ కళాశాల నిధులు, సౌకర్యాల గురించి, విద్యార్థినుల చదువు, హాజరు శాతం, క్రమశిక్షణ, తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తల్లిదండ్రుల సమావేశానికి హాజరై సమావేశం విజయవంతంగా నిర్వహించినం దుకు ప్రిన్సిపల్ అసద్ కు అధ్యాపకుల బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రులు కళాశాల సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆత్మీయ సమావేశం నిర్వహించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అసద్ ఫారుక్, అధ్యాపకులు శ్రీనివాసరావు, పద్మ, గంగాధర్, రమ్యశ్రీ, స్వప్న, రమేష్, సరిత, శైలజ, వైష్ణవి, రీతు, హర్షిత, అబ్దుల్ సమీ, కీర్తి ,క్రాంతి, వైశాలి, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్‌లి, ల్యాబ్ అటెండర్స్ శంకర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు. బీర్కూర్ మండల కేంద్రంలో..కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, బస్వరాజ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ, మేకల విఠల్ పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు రెగ్యులర్ గా పంపించాల్సిందిగా కోరారు. అదేవిధంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలకు జేఈఈ మెయిన్స్, నీట్ , ఫిజిక్స్ వాల, కాన్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లాసుల గురించి ప్రతి క్లాసులో సీసీ కెమెరా పెట్టి కమాండ్ కంట్రోల్ రూంలో బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వారి పర్యవేక్షణలో తరగతుల నిర్వహణ జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరు విద్యార్థులకు రెగ్యులర్ గా కళాశాలకు పంపి ఉత్తమ ఫలితాలు తీసుకొచ్చేలా సహకరించాలని కోరారు. తదనంతరం కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ ఆటలో విద్యార్థుల తో పాటు మండల ప్రజా ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు చంద్రశేఖర్, సత్తన్న, రంజిత్, దేవి సింగ్, సతీష్, నారగౌడ్, సౌమ్య, సుభాష్, రాకేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలిచాకలి ఐలమ్మ



**కోనరావుపేట(జనంసాక్షి):** దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలిచాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో రజక సంఘం గ్రామ అధ్యక్షుడు జినుక కరుణాకర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం పోరాడి తెలంగాణ సాయుధ పోరాటానికి దిక్సూచిగా మారి గ్రామాలలో వెట్టిచాకిరిని చేయకుండా తన ఇల్లునే ఉద్యమ ఆఫీసుగా మార్చి పోరాడిందని నిజాం నవాబులకు భూస్వాములకు దేశముకులకు వ్యతిరేకంగా అసమాన్య పోరాటం చేసిందని అన్నారు అదేవిధంగా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు 40 ఇల్లు మంజూరు కాగా 35 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని చివరి దశకు పూర్తి నిర్మాణం చేరుకున్నాయని కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి మందల లింబయ్య రమేష్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొమ్మ విశ్వేశం రజక సంఘం గ్రామ అధ్యక్షుడు జినుక కరుణాకర్ ఉపాధ్యక్షుడు పొన్నం పరశురాములు కార్యదర్శి జింక వెంకటి కోశాధికారి నేరెళ్ల అంజయ్య సలహాదారులు పొన్నం రాములు పొన్నం రాజయ్య మండల అధ్యక్షులు చెక్కపల్లి చంద్రయ్య సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ కలసి ఉండాలి

### బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి

### జాడిలో విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన



**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి ఉండాలని, ఎన్నికలలో సైతం ప్రశాంతమైన వాతావరణంలో జరిగేవిధంగా చొరవ చూపాలని బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాలూరు మండలం జాడి జమాల్ పూర్ గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రానికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో నవీపేట్ మండలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని, సాలూర విద్యుత్ కేంద్రంలో అధిక లోడ్ కావడంతో జాడి జమాల్పూర్ గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ఉప కేంద్రం ఆవశ్యకతను గుర్తించి 1.93 కోట్ల వ్యయంతో మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వంలో పార్టీలకు ఆతీతంగా గ్రామాలలో అభివృద్ధికి అందరూ కలిసి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చడంతో పాటు సంక్షేమ పథకాలను అన్నింటిని అమలుపరుస్తుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రమేష్ రెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డి, ఎస్ఈ రాపల్లి రవీందర్, బోధన్ డి ముక్త్యార్, ఏడీఈ కన్స్ట్రక్షన్ తోట వినోద్, ఏఈ సుమిత, తహశీల్దార్ శశి భూషణ్, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాడి సహకార సంఘం చైర్మన్ దాసరి అంతయ్య, సాలూర సహకార సంఘం చైర్మన్ ఆల్లె జనార్ధన్, కాంగ్రెస్ నాయ కులు మందర్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామస్తులు విద్యుత్ అధికారులు, అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ చేయూత ప్రశంసనీయం

### అంగన్వాడీ టీచర్ల సమస్యలకు పరిష్కారం

### బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి



**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** పేద కుటుంబాలలో వెలుగును నింపడంతో పాటు సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ప్రతినిధుల చేయూత ప్రశంసనీయమని బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంకు అంచెలంచలుగా పరిష్కరించడం జరుగుతుందని ఆయన వివరించారు. శుక్రవారం బోధవ్ పట్టణం రాకాసిపేటలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ శ్రీహరి సేవ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్టు పరిధిలోని 115 అంగన్వాడి కేంద్రాలకు రెండులక్షల విలువ చేసే రైస్ కుక్కర్లను అందించారు. అలాగే 28 లక్షలతో అంబులెన్స్ వాహనాన్ని రెండు లక్షలతో గ్రామ పంచాయతీకి ఫర్నీచర్ ను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. అలాగే ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి ల్యాబ్ ట్యాబ్ ను సైతం అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో విద్య, వైద్యంకు పెద్దపీఠ వేయడంతో పాటు రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఇందుకు కోట్లాది రూపాయలతో వాటికి వెచ్చిస్తుందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేయడం జరిగిందని అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో డబ్బులకు ఆశపడి ఓట్లు వేయకుండా మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అంగన్వాడి టీచర్లు చిన్నారులకు మెరుగైన విద్యను అందించడ ంతో పాటు పౌష్టికాహారాన్ని తప్పకుండా అందించాలని ఆయన ఆదేశించారు. అయితే అంగన్వాడి టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు, లయన్స్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లక్ష్మి, లయన్స్ నరసింహ రెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా సహకార సంఘం చైర్మన్ రమేష్ రెడ్డి, బోధన్ సిడిపిఓ పద్మ, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పులి శ్రీనివాస్ రావు, మందర్న రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం



**పిట్లం సెప్టెంబర్,26(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఉచిత కంటి శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో అవుట్ పేషంట్ 55 మందిని చూడగా అందులో 9 మందికి బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది. ఒకరికి లుకోమా నువ్వు గుర్తించి హైదరాబాద్ సరోజినీ దేవి కంటి ఆసుపత్రి కి పంపడం జరిగింది. మిగతా 18 మందికి కంటి సమస్యలు గుర్తించి కంటి అద్దాలు తీసుకోవాలని అలాగే కంటి డ్రాప్స్ మందులు వాడాలని డాక్టర్ హరికిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి బాలు, లయన్స్ డిస్టిక్ చైర్మన్ కిషన్, సభ్యులు కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రీయ విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీతో

### బోధన్ సబ్ కలెక్టర్ సమీక్ష



**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** కేంద్రీయ విద్యాలయ మేనేజమెంట్ కమిటీతో శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాల యంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రీయ విద్యాలయాల కార్యకలా పాలు, అభివృద్ధి అంశాలపై సమీక్షించడంతో పాటు వాటిపై చర్చించారు. సమావేశంలో విద్యార్థుల అకాడమిక్ ప్రదర్శన, ప్రవేశాలు, భవన నిర్మాణం వనరులు, ఆరోగ్యం వైద్య తనిఖీలు, భవిష్యత్తు ప్రణాళికులపై కమిటీ సభ్యులతో సబ్ కలెక్టర్ వికాస్ మహతో చర్చించారు. విద్యార్థుల సంక్షేమం మరియు సుస్థిర అభివృద్ధి కోసం వ్యూహా రూపకల్పన చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు.

# బిసి బిడ్డ కాకున్నా సీఎం 42 శాతం రిజర్వేషన్లు కల్పించారు

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు జీవో విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సమాజం తరుపున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ బిడ్డకాకపోయినా రాహుల్ గాంధీకి ఇచ్చిన మాట కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రజా ప్రభుత్వం కల్పించారన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు అసెంబ్లీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినా పట్టించుకోలేదన్నారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ లో ధర్నా చేశమని, బీసీ పక్షపాతిగా సీఎం జీవో తీసుకువచ్చారన్నారు. 2018 పంచాయతీరాజ్ చట్టాన్ని సవరిస్తు చట్టం చేసినా గవర్నర్ ఆమోదించలేదని, బీజేపీ నాయకులు ప్రధాని మోదీ దగ్గరమాట్లాడ లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఎన్నికలకు వెళ్లాలని మా ప్రభుత్వం జీవో జారీ చేసిందని, రిజర్వేషన్ల కారణంగా స్థానిక సంస్థల్లో బీసీలకు అనేక అవకాశాలు రాబోతున్నాయన్నారు. బీసీల గుండె చప్పుడు మా సీఎం విని బీసీల పైన అపార ప్రేమ చూపించారన్నారు.

# ఎడపల్లిలో చాకలి ఐలమ్మ జయంతి



**ఎడపల్లి, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం 130వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి రజక సంఘం నాయకులు మల్లెపూల నాగయ్య, సాయిలు, గంగా శేఖర్, భాస్కర్, సుదర్శన్, అశోక్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం




### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి

**వీణవంక సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంకలో డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశానుసారం శుక్రవారం రోజున తల్లిదండ్రుల అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టి సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ కే రాజి రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటడానికి ఫిజిక్స్ వాళ్ళ, ఖాన్ అకాడమీ, క్లాట్ ద్వారా శిక్షణ అందించబడుతుంది. పిల్లలు శారీరకంగా మానసికంగాదృఢంగా ఉండడానికి కళాశాలలో వారానికి ఒకరోజు స్పోర్ట్స్, గేమ్స్, హెల్ప్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరుగుతుంది.

కళాశాల మౌలిక వసతులు మైనర్ రిపేర్ కొరకు వీణవంక జూనియర్ కళాశాలకు 5, 30,000 రూపాయలు మంజూరు చేయడం జరిగింది. కళాశాలకు పదివేల రూపాయలుస్పోర్ట్స్ మెటీరియల్ను కొనుగోలు చేయడం జరిగింది . ముందస్తుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు బతుకమ్మ సంబరాలు కూడా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బోధన బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి



**రామడుగు(జనంసాక్షి):** వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతిని గోపాల్ రావు పేట రజక సంఘం అధ్యక్షులు పైండ్ల హనుమంతు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం రజక సంఘం అధ్యక్షులు ఎడవల్లి మల్లేశం జగిత్యాల జిల్లా రజక సంఘం జనరల్ సెక్రెటరీ లింగంపల్లి రాజేశం గోపాల్ రావు పేట రజక సంఘం నాయకులు లింగంపల్లి అంజయ్య పైండ్ల తిరుపతి పున్న కనకయ్య పైండ్ల హనుమంతు వర్కో లు మల్లేశం పూసల మల్లయ్య రామచంద్రాపూర్ గ్రామ రజక సంఘం నాయకులు సర్వారె డ్డిపల్లి రజక సంఘం ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనం సాక్షి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక. ఆమె బానిసత్వాన్ని బద్దలుకొట్టి సమాజానికి చైతన్యం అందించిన వీరనారి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఆర్.ఐలు నవీన్, కృష్ణ, పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# దుర్గామాత సన్నిధిలో సామూహిక కుంకుమార్చన



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని బాపుజీ నగర్ లో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవల్లో ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి మాత రూపంలో దర్శనం ఇచ్చారు. గడియారం మనోజ్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో నిత్య పూజ నిర్వహించి అంగరంగ వైభవంగా పూజకు వచ్చిన మహిళలచే కుంకుమ అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సెప్టెంబర్ 26, 27న ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

#### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 24 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 26, 27 తేదీలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 26 న ఉదయం 10 గంటలకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు, ఎలిగేడు జూలపల్లి ధర్మారం మండలాలు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు, శ్రీరాంపూర్ , పెద్దపల్లి మండలాలు కాకతీయ కళ్యాణ మండపం ఎన్టిపిసి నందు, పాలకుర్తి అంతర్గాం,రామగుండం మండలాలకు చెందిన ఎన్నికల అధికారులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.సెప్టెంబర్ 27న ఉదయం 10 గంటలకు సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ నందు ఓదెల, సుల్తానాబాద్ మండలాలకు, జేఎన్టీయూ మంథని నందు కమాన్ పూర్, రామగిరి, ముత్తారం మంథని మండలాల కు చెందిన ఎన్నికల అధికారులకు. శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.ప్రొసైడింగ్ అధికారుల ఆర్డర్ లు సంబంధిత ఎంపీడీవోలకు పంపించడం జరిగిందనీ, ఎంపీడీవోలు వారికి ఆర్డర్ కాపీలు సర్వ్ చేసి ట్రైనింగ్ కు హాజరయ్యేటట్లు చూడవలసినదిగా తెలుపనైనది.

## బిజెపి నేతల ఘన నివాళులు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** చాకలి ఐలమ్మ 130వ జయంతి పురస్కరించుకొని శుక్రవారం బిజెపి నేతలు స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విరోచిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తిని చాటి చెప్పాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, వేగోళం సదయ్య గౌడ్, చిట్టవేణి సదయ్య, పల్లె తిరుపతి, కొమ్ము తిరుపతి యాదవ్, లంక శంకర్, కొల్లూరి సంతోష్, గజ బింకర్ పవన్, తాత సదానందం, శ్రీగిరి సుధాకర్, కోయల్ కార్ నాగరాజు, రఘు, ఎనగందుల సతీష్, సలిగంటికొమురయ్య, ఎనగందుల ఎల్లయ్యతోపాటు తదితరులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నేతలు నిట్టూరి శ్రీనివాస్, నిట్టూరి మైసయ్య, నిట్టూరి అంజయ్య, నిట్టూరి రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



### చాకలి ఐలమ్మ తెగువని స్ఫూర్తిగా తీసుకొని సమాజం కోసం పనిచేయాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరీ విముక్తి కోసం భూస్వాములతో పోరాడిన తెలంగాణా వీరవనిత చిట్యాల ఐలమ్మ అత్యంత ధైర్యసాహసాలను, తెగువను ప్రదర్శించిందని ఆమె నుండి ప్రతి ఒక్కరూ ప్రేరణ పొందాలని అన్నారు. అనంతరం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నాగుల అన్వేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొల్లూరి స్వామి, గంగిపెల్లి రవి, కంచి శ్రీనివాస్, మెరుగు కనకయ్య, గంగిపల్లి రవి అమరగాని సంతోష్, అంజి, ఎల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

### పెద్దాపూర్ లో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతిని పురస్కరించుకొని పెద్దాపూర్ గ్రామంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసిన బిజెపి రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చాకలి ఐలమ్మ ఎంతోమంది మహిళలకు ధైర్య సాహసంగా నిలిచిన ఒక గొప్ప వీరవనిత భూమి కోసం భుక్తి కోసం వెట్టి సాకిరి విముక్తి కోసం పోరాడిన ఒక సింహం లాంటి ఐలమ్మను ఈ తెలంగాణ ఆడపడుచులు అందరూ ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో రాణించాలని కోరడం జరిగింది ముఖ్యంగా దొరల కడీలను బద్దలు కొట్టి దొర గుండెల మీద కాలు వేసి కిందికి తొక్కిన చాకలి ఐలమ్మ ఎంతోమంది మహిళలను తాను తాను రక్షించుకునే విధంగా ధైర్యసహసాలను వారికి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ రజక సంఘం సోదరులు బొజ్జ శ్రీనివాస్ ,మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, తోగరు శ్రీనివాస్ , రజక సోదరులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

**చాకలి ఐలమ్మ భవిష్యత్ తరాలకు ఆదర్శమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ 130 జయంతి కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతటి అన్నయ్య గౌడ్ శ్రీగిరి శ్రీనివాస్ గాజుల రాజమల్లు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.**



## కనీస మద్దతు ధర పై పత్తి కొనుగోలు సిద్ధంగా ఉండాలి

కనీస మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి పంట కొనుగోలు నిమిత్తం జిన్నింగ్ మిల్లులో నీరు , టాయిలెట్ అవసరమైన పరికరాలు మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు పత్తి పంట తీసుకొని వచ్చే రైతులు తమ బ్యాంకు ఖాతాలు ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, దీనిపై రైతులలో అవసరమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో ఉంచాలని అన్నారు.రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ధర కంటే తక్కువకు పత్తి పంట అమ్మవద్దని, మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దని, ప్రైవేట్ వ్యాపారుల వద్ద మద్దతు ధర లభించని పక్షంలో నేరుగా జన్మింగ్ మిల్లులకు వచ్చి పత్తి పంట అమ్ముకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పత్తి పంటను క్రాప్ బుకింగ్ ప్రకారం సమీపంలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేయాలని అన్నారు. ఒకే రోజు అధిక సంఖ్యలో రైతులు పత్తి తీసుకుని రాకుండా జాగ్రత్త వహించాలని రైతులకు జిన్నింగ్ మిల్లుల సామర్థ్యం ప్రకారం టోకెన్లు జారీ చేయాలని అన్నారు. పత్తి తరలింపు కోసం అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.పత్తి పంట తేమ శాతం పై కర పత్రాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని అన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద అగ్ని ప్రమాద నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే కప్పాస్ కిసాన్ ఏ.ఎస్.పి ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, అలాగే పత్తి అమ్ముకొని కి స్లాట్ బుకింగ్ చేసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, జిల్లా తూనికల కొలతల అధికారి , మార్కెట్ కార్యదర్శులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లు ఓనర్లు ,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పట్టణాల్లో ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షిత తాగునీటిని అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణం చందపల్లిలో అమృత్ 2.0 పథకం ద్వారా రూ. 1 కోటి 3 లక్షల రూపాయల నిధులతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి కోర్టు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రూ. 1 కోటి 80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో మౌళిక వసతుల కల్పనలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పట్టణంలో రహదారుల విస్తరణ, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, డివైడర్స్ నిర్మాణ పనులు పూర్తయితే పెద్దపల్లి పట్టణం నగరాన్ని తలపించేలా సుందరంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, అధికారులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణం కంచర బావి వద్ద తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ %శ్రీ%రమణా రావు పూలమాల వేసి నివాళులర్పించారు.



# డబ్బులు తీసుకొని మోసం చేసిన ఒరిస్సా చెందిన ఇద్దరు వ్యక్తులను రిమాండ్కు తరలింపు...




**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 26 జనం సాక్షి**
మండలంలోని గోపాల్పేట్ గ్రామానికి చెందిన నాదెండ్ల వెంకటరావు వద్ద 7,22,900 రూపాయలు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులు పని నిమిత్తం కోసం తీసుకున్నారు.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సాంబ, లింగం,కలియ,పునర్లు పని నిమిత్తం కూలీలను పంపిస్తామని చెప్పి నాదెండ్ల వెంకట్రావు వద్ద ఏడు లక్షల 22వేల తొమ్మిది వందల రూపాయలు తీసుకొని కూలీలను పంపించకుండా మోసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్లో వెంకట్రావు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు మేరకు ఎస్సై భార్గవ్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించ డబ్బులు తీసుకున్నటు వంటి వ్యక్తులు ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్నారని సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి డబ్బు తీసుకున్న ఒరిస్సా వ్యక్తులు సాంబ,కలియులను పట్టుకొని సెక్షన్ 318 (4)%తీ/ష 3(5) ఎఅం% ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# బతుకమ్మ, దసరా పండుగలపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగలైన సద్దుల బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓ లు మరియు ఎంపీవో లతో కలిసి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం రోజున సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా నియోజకవర్గంలో పండగ ఘనంగా జరగడానికి అన్ని ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగిందని అలాగే త్రాగు నీరు, విద్యుత్, పారిశుధ్యం మరియు భద్రత వంటి సౌకర్యాలు అ ది. కా ం ల ం ద ం ా సమన్వయంతో కల్పించాలని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎంపీడీఓ లు, ఎంపీవో లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్



పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :
జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి రైతు వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు చేస్తున్న పంటల వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా తప్పక నమోదు చేసుకోవాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ పంటల సాగు వివరాలు క్లబ్ బుకింగ్ చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క రైతు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరిస్తూ వారిని కలిసి సాగు చేస్తున్న పంట వివరాలు చెక్ చేసుకోవాలని లేకపోతే పంట అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈ అంశాన్ని రైతులు గమనించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(జనంసాక్షి) :**
లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు.జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం.లను,ఎస్సీలకు షాపు నెం.లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు.జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ %-% రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యుల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# పేరెంట్ - టీచర్ సమావేశం

**బోధన్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :**
బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య సూచనల ప్రకారం, పేరెంట్%-%టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ డిఐఈఓ రవికుమార్, బోధన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట నారాయణ, జి.జె.సి బోధన్ ప్రిన్సిపల్ నిఖత్ కౌసర్, జి.జె.సి బోధన్ ఎ.జి.ఎం.సి అరవింద్ హాజరయ్యారు.కళాశాలలో అమలు చేస్తున్న ఫేస్ రికగ్నేషన్ సిస్టం హాజరు విధానం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సాంకేతికత ద్వారా విద్యార్థులు హాజరు, గైర్హాజరు అయినప్పుడు తల్లిదండ్రులకు వెంటనే మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. సిఐ వెంకట నారాయణ విద్యార్థులపై పెరుగుతున్న మాదక ద్రవ్య వ్యసనం, మొబైల్ వ్యసనం మరియు చెడు స్నేహితుల ప్రభావం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలపై పర్యవేక్షణ ఉంచి, వారిని మంచి మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. వారు పరీక్ష ఫీజు మినహాయింపు మరియు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్పర్సన్ తస్లీమ్, కళాశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం కలసికట్టుగా పనిచేయాలని, కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు.

# ఉషోదయ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**బోధన్, సెప్టెంబర్ 26 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణం ఉషోదయ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ పండుగ ఉత్సవాలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని పద్మ పాల్గొన్నారు. అలాగే వెంకటరమణీ, సునీత దుష్యంత్, కళాశాలల ప్రిన్సిపాల్స్ యం గంగాధర్, శ్రీహరి, కృష్ణ, ఇతర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మ మాట్లాడుతూ, విద్యార్థులు సమగ్రంగా ఎదగాలని అనేక నైపుణ్యాలను అందుకున్నప్పుడే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోగలరని విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండాలని, ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఉద్బోధించారు. కళాశాలల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితం పువ్వుల వలె రంగుల హరివిల్లు కావాలని అభిలాషించారు. బతుకమ్మ ప్రాధాన్యతను తెలుపుతూ స్త్రీని గౌరవించడం అనాదిగా ఉన్నదని స్త్రీ శక్తి స్వరూపిణిగా మాతగా ఆరాధింపబడిందని తెలిపారు. రమణి, సునీత దుష్యంత్ లు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి చెడు విచక్షణను తెలుసుకోవాలని సంస్కృతిని సాంప్రదాయాన్ని మర్చిపోకుండా విద్య ద్వారా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. బతుకమ్మలను చేసిన విద్యార్థుల భక్తిశ్రద్ధలను కొనియాడుతూ బతుకమ్మలను తయారు చేసిన విద్యార్థులకు బహుమతిగా క్యాష్ ప్రైజ్ మనీ ఇచ్చారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని అందుకోవాలని, కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అందుకోగలుగుతారని తెలుపుతూ, వెంకటరమణి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసాద వితరణ చేశారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తాం

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి

## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో పలువురి చేరిక

కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26 (జనంసాక్షి): మున్సిపల్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే పార్టీని విజయ తీరాలకు చేర్చుతాయనీ, కాంగ్రెస్ ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో తెలంగాణ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అందే మమతతో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సాగుతున్నాయని కనీవినీ



ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకెళుతున్నదని పేర్కొన్నారు. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నిరంగాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అధోగతి పాలు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్నారని రాజేందర్రావు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్యాల రాజా గౌడ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల నరసన్న, కాంగ్రెస్ నాయకులు నిమ్మల అంజయ్య, మల్యాల రాజాగౌడ్,సుందరగిరి గంగరాజు, పెంట శేఖర్, గుండ మల్లేశం, ఆరె మల్లేశం గౌడ్, దుర్గం అంజయ్య గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ విరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం, ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య, కనుకయ్య, చిన్న రవి, అజయ్, సారయ్య, కొమురయ్య, అనిల్, నాగరాజు, సాయి, సతీష్, తిరుపతి, శంకర్, వెంకటేష్, లక్ష్మణ్ , మల్లేష్, పెనుగొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ నిధులతో బోర్ మోటారు మంజూరు



**ముస్తాబాద్ సెప్టెంబరు 26 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ల వద్ద నీటి ఎద్దడిని గురించి బోర్ మోటారు మంజూరు చేశారు ఇట్టి బోర్వెల్ ను మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డిమాజీ సర్పంచ్ సరిత శ్రీనివాస్ రావు బీజేపీ మండల కోశాధికారి జిల్లెల్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బెదుర ప్రశాంత్, బూత్ అధ్యక్షులు అజయ్ రాజు నరేష్ ,కుమార్ ,అనిల్ మాజీ ఉప సర్పంచ్ శాడా శ్రీనివాస్,మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య మాజీ అంజన్ రావు కస్తూరీ కార్తీక్ రెడ్డి బీజేపీ నాయకులు కుంట రవి మరియు గ్రామ శాఖ కస్తూరి నరేష్ బొప్ప విష్ణు, లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**పిట్లం సెప్టెంబర్,26(జనం సాక్షి)**

పిట్లం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కళాశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలు శుక్రవారం రోజున జరుపుకున్నారు. శనివారం నుండి దసరా పండుగ సెలవులు కావడంతో విద్యార్థులు శుక్రవారం రోజున ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మ ను కొలిచారు ఆడపడుచులు అంతా ఒకచోట చేరి బతుకమ్మ సంబరాలు అనంతరం నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం



**పిట్లం సెప్టెంబర్, 26 (జనం సాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఫార్మాసిస్ట్ సేవలు ఎంతో విలువైనవి లయన్స్ రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ ఫార్మాసిస్ట్ గజవాడ శ్రీనివాస్, సవిత ఆయుష్ ఫార్మాసిస్ట్ కల్పన లను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నారాయణ కార్యదర్శి బాలు డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషన్ సభ్యులు కొంతం రాజు తదితరులు పాల్గొన్నారు

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 26 జనం సాక్షి...**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. లింగంపేట్ మండలం పర్మల్ల తండాకు చెందిన మలోత్ వినోద్,లాల్ సింగ్ అనే ఇద్దరు డ్రైవర్లు పర్మల్లా తండా నుండి నాగిరెడ్డిపేట్ మండలంలోని జప్తి జానకంపల్లికి తరలిస్తుండగా జానకంపల్లి వద్ద పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భార్గవ్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# ఓసీపి - 2 లో వర్షం ప్రభావం

## నీటమునిగిన మైనింగ్ ఆఫీసులు

## ఉద్యోగుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలి

## వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :**

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో నిన్న కాలువ తెగిపోవడంతో ఓసీపి-2 మైన్ మేనేజర్ ఆఫీస్,వెల్ఫేర్ సెక్షన్, క్యాంటీన్, మ్యాన్వే, సైట్ ఆఫీస్, సర్వే ఆఫీస్, ఎస్.ఎం.ఈ సెక్షన్ పూర్తిగా నీటమునిగాయి. ఆఫీసుల్లో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫైల్ లు , పరికరాలు, ఫర్నిచర్ కూడా దెబ్బతిన్నాయి. ఈ ఘటనపై ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రతిసారీ వర్షాల సమయంలో ఎస్ఎంఈ సెక్షన్, మ్యాన్ వే, సైట్ ఆఫీసు మునిగి పోతు ఉన్నాయి. ఇలాంటి సమస్యలు మళ్లీ జరగకుండ యాజమాన్యం తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఈ ఆఫీసులన్ని డౌన్ ఉన్నాయి కాబట్టి ఎత్తు లేపి నిర్మించాలి, బలమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. లేకపోతే భవిష్యత్తులో పనులపై తీవ్ర ప్రభావం పడుతుంది తెలిపారు. అలాగే, ఉద్యోగుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన యాజమాన్యాన్ని కోరారు. నీట మునిగిన ప్రదేశాలను, వాటి పరిస్థితులను పరిశీలించిన వారిలో కేంద్ర కార్యదర్శి వుయ్యాల కుమారస్వామి, పిట్ సెక్రటరీ రామిడ్ల మనోహర్ తదితరులు ఉన్నారు.

# ముత్యంవంటి మనస్సు.. @ ముత్యంపల్లి

**గ్రామ అభివృద్ధిలోనూ.. ఐక్యమత్యంలోనూ మేటి**

**ఒక్కరికి కష్టమొచ్చినా ఊరు ఊరంతా నిలబడే చైతన్యం**

**సాంప్రదాయ కళలతో పాటు పండుగల నిర్వహణలో భేష్**

**ప్రతియేట దసరాకు జడకొప్పులు వేయటం వెరివెరీ స్పెషల్**

**16 రోజుల సాంప్రదాయ పెళ్లిళ్లు తలపించే ప్రత్యేకత**

**యువకుల, యూత్ కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తి**

*అది చిన్న పల్లెటూరే.. కానీ చేతల్లో మేటి. పెద్దపెద్ద గ్రామాలు సైతం ఆ ఊరికి రానేరావు సాటి..! తక్కువ జనాభే అయినా ప్రజల మధ్య ఐక్యమత్యం, ఆప్యాయతలు ఎందరికో స్ఫూర్తి. ఒక్క కుటుంబానికి కష్టమొచ్చినా ఊరు ఊరంతా భరోసాగా నిలబడి, ఆపన్న హస్తం అందించేంత ఔదార్యం ముత్యంపల్లి సొంతం. పేరులో ఉన్నట్టే ముత్యంవంటి మనస్సున ఆ గ్రామం.. కులమతాలకతీతంగా కలిసి ముందుకు నడుస్తోంది. పండుగైనా, పబ్బమైనా ఎలాంటి బేధభావాల్లేకుండా నిర్వహించి అందరం ఒక్కటేనని ప్రతిబింబిస్తోందీ గ్రామం. పెద్దలకు తోడు యూత్ సభ్యులు కూడా ఊరి పురోగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తుండటం ఆదర్శానికి నిదర్శనం.*

**ఆర్మూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి)**



ముత్యంపల్లి గ్రామాభివృద్ధి కమిటీ పాత్ర ఇతర గ్రామాలకంటే భిన్నం. ఏ ఒక్క కులానికీ, వర్గానికీ ఇబ్బంది కలిగించకుండా అందరి అభిప్రాయాలను సేకరించి అభివృద్ధికి పాటుపడుతోంది. నిరుపేదల పెళ్లిళ్లకు అండగా నిలవడం, పండుగలన్నీ సామూహికంగా నిర్వహించడం, ఇతర ఇబ్బందులేమైనా ఎదురైతే ఐక్యంగా చర్చించి పరిష్కరించడం వంటి స్ఫూర్తిదాయక వ్యవహారాలు కొనసాగిస్తున్నారు. గత సర్పంచులంతా ఆదర్శ పాలకులుగా నిలవగా.. వారి వారసత్వాన్ని ప్రస్తుత యువకులు, యూత్ సభ్యులు కొనసాగిస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సైతం తమ సేవలతో గ్రామస్తుల హృదయాల్లో చెరగని ముద్రవేశారు. ఇప్పటివరకు పనిచేసిన పంచాయతీ పాలకులు సైతం గ్రామాన్ని దినదిన ప్రవర్ధమానంగా నిలిపేందుకు పాటుపడ్డారు. వీరికితోడు గ్రామ యువత, ప్రధానంగా నవయుగ యూత్ సభ్యులు తమ ఊరిపై మమకారంతో ఎవరెక్కడున్నా గ్రామ కార్యకలాపాల్లో భాగస్వాములవుతున్నారు. ఈ యూత్ ఆధ్వర్యంలో ఇప్పటికే బస్టాండ్ నిర్మాణం, పరిశుభ్రత, వివేకానంద విగ్రహం, వీధి దీపాల ఏర్పాటు కోసం నడుం బిగించారు. దుర్గమ్మ కమిటీలు వేసి గ్రామంలో ఆధ్యాత్మిక శోభకు దోహదపడుతున్నారు. పదేళ్ల క్రితమే వివేకానందుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి తమలోని చైతన్యాన్ని చాటడంలో ముత్యంపల్లి యువత పాత్ర ఎనలేనిది.



**అన్నింటా.. కలిసుంటూ..**

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఉన్న ముత్యంపల్లి గ్రామం ఓటర్లపరంగా, జనాభాపరంగా అత్యల్పమే అయినా ఆదర్శంలో మాత్రం తగ్గేదే లేదన్నట్టు ఉంది. ఏ కారణంతోనైనా ఎవరైనా చనిపోతే ఊరంతా వెళ్లి అంతిమ కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఊర పండుగ, చిలుకలమ్మ పండుగ, ఒడ్డెటమ్మ పండుగ, మహాలక్ష్మి పండుగల్లో అన్నివర్గాలు పాల్గొంటాయి. పాకబండపై వెలిసిన హనుమంతుని పాదాలు, వినాయకచవితి, దేవ నవరాత్రులు కూడా కులమతాలకతీతంగా కొనసాగడం ముత్యంపల్లిలో ప్రత్యేకం. ఎక్కడా లేనివిధంగా 16 రోజుల సాంప్రదాయిక పెళ్లిళ్లను తలపించే తంతు ఇక్కడ ఆకట్టుకుంటుంది. పేదవారి పెళ్లిళ్లకు ఆర్థిక సహకారాలు అందించడంతో పాటు ఇబ్బందుల్లో ఉన్నవారికి తలోచేయి వేసి తోడునిలవడంలో ముత్యంపల్లి ప్రజలు ముందుంటారంటే అతిశయోక్తి కాదు.



గ్రామం మొత్తం ఒకే దుర్గామాత విగ్రహాన్ని పెట్టాలని నిర్ణయించారు. ఈ విషయంలో అందరూ సహకరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నాం. **- రొడ్డ సాగర్**



గ్రామంలో అన్నికులాలు, మతాల మధ్య ఐక్యత ఉండటం సంతోషంగా ఉంది. ప్రతి ఒక్క కార్యక్రమాన్ని కుల మతాలకుఅతీతంగా చేపడుతున్నాం. **- శెట్టి గంగాధర్**





అలనాటి సాంప్రదాయ జానపద కళలకు పుట్టినిల్లు ముత్యంపల్లి. వాటిని కళాకారులు రక్షిస్తున్నారు. దీనికి గ్రామం కూడా తోడుంది. **- తోట హరీష్**



గ్రామస్తుల సహకారంతో బీరప్ప గుడి, శివాలయం నిర్మించారు. దీనికి ప్రతి ఒక్క కుటుంబం ఆర్థిక సహకారాన్ని అందించింది. **- మునిగెల నరేష్**



గల్ఫ్‌కు వచ్చినా కూడా ఊరిపైనే మా మనసంతా. కుటుంబాలను వదిలేసి బతుకుదెరువు కోసం ఎంతోమంది గల్ఫ్‌బాటపట్టినా.. గ్రామ ప్రజలకు, పండుగలకు దూరమవుతున్నాం. **- రొడ్డ ప్రసాద్, గల్ఫ్ కార్మికుడు**



అభివృద్ధి పనులకు ఊరంతా మద్దతు తెలపడం అభినందనీయం. ఐక్యమత్యమే మహాబలం అని చాటి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది ముత్యంపల్లి. ఇదిలాగే కొనసాగాలి. **- అరికెల వినయ్**

బతుకుదెరువు కోసం ఎవరెవరు ఎక్కడికెళ్లినా తిరిగి రాగానే ఈ పల్లె మళ్లీ తన ఒడిలోకి చేర్చుకుంటుంది. ఇక్కడి యువత పట్టుదల, శ్రమ చూస్తే చాలా గర్వంగా ఉంటుంది. ముత్యంపల్లి ప్రజల మనసు ముత్యంలాగే ఉంటుంది. ఊరిలో వందేళ్ల కింద రచించిన జడకొప్ప కోలాట, ఐదు పుస్తకాలను కూడా సంరక్షిస్తున్నారు. నా ఇందిరమ్మ ఇల్లు కోసం గ్రామస్తులంతా ఏకమై సంతకాలు పెట్టి, ధైర్యం చెప్పారు. మద్దతుగా నిలిచిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

**- తోట దీపక్ రాజ్**

**కళలకు జీవం..**



పట్టణానికి పక్కనే ఉన్న ముత్యంపల్లి చుట్టూ పచ్చదనం పరవశిస్తుంది. చుట్టూ వరి పంటలు, మధ్యలో నివాసాలు కనువిందు చేస్తుంటాయి. వరినాట్లు, కోతల సమయాల్లో అన్నదాతల జీవనఛాయలు ముత్యంపల్లిలో ఉట్టిపడటం పల్లెసంస్కృతిని కనబరుస్తోంది. ఒకప్పుడు చెరుకు పండించడంలోనూ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందంటే రైతన్నల బతుకుసౌందర్యం 'ముత్యంపల్లి'తో మమేకమైందని తెలుస్తోంది. అలనాటి సాంప్రదాయ కళలను కళాకారులు ఇప్పటికీ బతికిస్తున్నారు. భజన బృందం పాటలు గ్రామస్తులను మైమరపిస్తున్నాయి. అన్ని పండుగలను అంగరంగ వైభవంగా జరిపి, తరతరాల సాంప్రదాయాలను కళతప్పకుండా జరుపుతున్నారు.





## సప్త మాతృకల క్రమంలో

# ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ

## నేడు వేములవాడలో సద్దుల బతుకమ్మ

### రూ 30 లక్షలతో ఏర్పాట్లు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వేములవాడ అంటేనే గుర్తుకొచ్చేది... శ్రీ రాజరాజేశ్వర స్వామి ఈ ఆలయంలో కొలువుదీరిన శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ అర్చకులు సప్తమాతృకల పూజలు నిర్వహిస్తుంటారు. వీటిలో బ్రాహ్మి,మహేశ్వరి,కౌమారి,వైష్ణవి, వారాహి,ఇంద్రాణి,చాముండ పూజలు చేయటం వల్ల ఇక్కడ ఏడు రోజులకే సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. ఇక్కడి ఆడపడుచులు పుట్టింట్లో, మెట్టింట్లో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించుకుంటారు.పితృ అమావాస్య రోజు ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకుంటే, వేములవాడలో ఏడు రోజులకే నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో రూ 30 లక్షలతో ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు బతుకమ్మ ఆడుకునే ప్రాంతాల్లో ప్రత్యేక విద్యుత్ దీపాలు బతుకమ్మ తెప్పల వద్ద ప్రత్యేక దీపాల అలంకరణతో పాటు వేములవాడ మూలవాగులో బతుకమ్మ తెప్ప వద్ద ప్రత్యేక స్టేజి ఏర్పాటు విద్యుత్ దీపాల అలంకరణ కొరకు మున్సిపల్ నుండి రూ 30 లక్షలతో పనులు చేపడుతున్నారు. శనివారము మూలవాగు బతుకమ్మ తెప్పా వద్ద జరిగే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను మహిళలందరూ ఎంతో ఇష్టంగా ఘనంగా జరుపుకుంటారని పూలను బతుకమ్మగా పేర్చి పూలను పూజించే గొప్ప సాంప్రదాయం మన తెలంగాణ సాంప్రదాయం.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిందని రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులకు సద్దుల బతుకమ్మ ఉంటే వేములవాడలో ఏడు రోజులకే సదుల బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి ఇబ్బంది లేకుండా వేములవాడ మున్సిపల్ ఆధ్వర్యంలో దాదాపు రూ 30 లక్షల నిధులతో అన్ని వార్డులలో మరియు విలీన గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలలో డస్ట్ పోసి చదును చేసి లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. మూలవాగులో బతుకమ్మ తెప్ప వద్ద మూలవాగు పరిసర ప్రాంతాల్లో చదును చేసి లైటింగ్ మరియు స్టేజి ఏర్పాట్లు జరుగుతున్నాయని మూల వాగులో మహిళలందరూ సంతోషంగా బతుకమ్మను నిమజ్జనం చేసుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు.









### సద్దుల బతుకమ్మకు పలువురికి ఆహ్వానాలు

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని శనివారము మున్సిపల్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, బీసీ,రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమారు ఝ, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆహ్వానించినట్లు కమిషనర్ అన్వేష్ తెలిపారు.

## బతుకమ్మ పనులను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

నేడు వేములవాడలో జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుక పనులను శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఆధ్వర్యంలో రూ 30 లక్షలు ఖర్చు పెడుతున్నప్పటికీ బతుకమ్మ తెప్ప వద్ద సక్రమంగా పనులు జరగడం లేదన్నారు. బతుకమ్మ ఘాటు చుట్టూ మట్టిపోయోకపోవడం వల్ల మహిళలకు బతుకమ్మ నిమజ్జనం చేసేందుకు ఇబ్బందులు పడతరని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు బతుకమ్మ తేప్ప చుట్టు ఇసుక పోసి చదును చేయాలన్నారు.ఆమె వెంట పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

